క్లుప్తంగా

కార్తీకమాసం కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మాలధారులు, వ్యవస్థాపకులు

పీసీ పల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడులో వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక మాసోత్సవ కరపత్రాలు ఆవిష్కరించారు. ఆలయ వ్యవస్థాపకుడు పలుకూరి సుబ్బారావు మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి కార్తీక మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ స్వామివారికి అభిషేకాలు, మాలధారులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

పాఠశాలలో దీపావళి సంబరాలు



కలికవాయలో దీపావళి సంబరాల్లో విద్యార్థులు

సింగరాయకొండ: మండలంలోని కలికవాయ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్ఎం నిడమానూరి సురేంద్ర ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సత్యభామ, నరకాసుర వేషధారణలో అలరించారు. బాణాసంచా కాల్చి సందడి చేశారు. సర్పంచ్ చిడిపూడి వెంకటరత్నం, ఎంపీటీసీ ఉలిచి అరుణ, పీఎంసీ అధ్యక్షుడు చామల వేణుగోపాలరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు బత్తుల వెంకట సుబ్బారెడ్డి, ఎల్.సీ తారామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

పామూరు: కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ విజయవాడలో ఈ నెల 15వ తేదీ నిర్వహించనున్న ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం పశ్చిమ ప్రకాశం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శుక్రవారం ప్రజా రక్షణభేరి వాల్‌పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీలు, రాజధాని, విశాఖ ఉక్కు కర్మాగారం మొదలైన వాటిలో తీవ్రంగా ద్రోహం చేసిందన్నారు. దీనిని నిరసిస్తూ తలపెట్టిన ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



మర్రిపూడిలో ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

మర్రిపూడి: మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్వాలిటీ కంట్రోల్ డీఈ చంద్రమౌళి మాట్లాడుతూ.. మండలంలోని కూచిపూడి దళితవాడలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ.6 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్, వేమవరంలో రూ.7 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లు, అంకేపల్లిలో రూ.5 లక్షల డీఎంఎఫ్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, మర్రిపూడిలోని మండల పరిషత్ కార్యాలయ మరమ్మతులు, ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలించినట్లు వివరించారు. ఆయన వెంట క్వాలిటీ కంట్రోల్ ఏఈ బాషా, పంచాయతీరాజ్ ఏఈ జాలయ్య ఉన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓలు

హనుమంతునిపాడు: మండలంలోని సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేసి ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు ఎంఈఓలు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ఫుడ్ ఫెస్టివల్లో ప్రదర్శించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓలు జి.పెద్దిరాజు, ఎస్.రమణయ్య వంటకాలను పరిశీలించి రుచి చూశారు. వంటకాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎంఎంఎస్ చైర్మన్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఎం పద్మావతి, పీడీ షేక్ జిలానీ బాష, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో ప్రభుత్వ పథకాలు

- కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్
- పలు ప్రాంతాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు



కనిగిరిలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గఫార్, కౌన్సిలర్లు, నాయకులు

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.30 లక్షల వరకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిచేకూరిందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 4వ సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ తమ్మినేని సుజాత అధ్యక్షత వహించగా, చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ 4వ సచివాలయం పరిధిలో రూ.28 కోట్లతో సంక్షేమ పథకాలు అమలుచేసినట్లు తెలిపారు. అవినీతికి తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందినట్లు చెప్పారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్దన్, రంగనాయకుల రెడ్డి, కౌన్సిలర్లు పోతిరెడ్డి రాజా, శ్రీ రాం సతీష్, దేవకి రాజీవ్, ఖాజా, షఫీ ఆజాద్, చంటి, సుబ్బారెడ్డి నారాయణ, శంకర్, పోలక శ్రీను, దాసరి మురళి, రామనబోయిన శ్రీను, నాగూర్‌బీ, భారతి, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 1వ సచివాలయంలో కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీను ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన మోసాలు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అందజేస్తున్న సంక్షేమ ఫలాల గురించి వివరించారు. కార్యక్రమంలో కన్వీనర్ జాని, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, పెద్ద రసూల్, షాహీద్, రెడ్డమ్మ, దేవరకొండ లక్ష్మి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

చల్లగిరిగిల్లలో...

కనిగిరి మండలం చల్లగిరిగిల్లలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి పాల్గొన్నారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఎంపీపీ, జెడ్పీటీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీలు మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వర్ణకుమార్, ఎంపీటీసీ అల్లు నర్సమ్మ, ఎంపీడీఓ మల్లికార్జునరావు, నాయకులు పచ్చవ వెంకట సుబ్బమ్మ, మిట్టా రమేష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు...

పామూరు: పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సమన్వయపాలన అందిస్తోందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి అన్నారు. రెండో సచివాలయం పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనిఫెస్టో హామీలను 95 శాతంకుపైగా అమలుచేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అగ్రతాంబూలం ఇచ్చిన ఏకైక సీఎం జగన్ అని అన్నారు. అనంతరం వైఎస్సార్ సెంటర్‌లో పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ శ్రీనివాసులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయి కిరణ్, సర్పంచ్ రాగమ్మ, కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఆకుపాటి వెంకటేష్, పీఎస్ బ్రహ్మానందరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, గోవిందయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, షేక్ అబ్దుల్, యాటా రాఘవేంద్ర, కే రవికుమార్‌రెడ్డి, పార్టీ మహిళాధ్యక్షురాలు జమీలా, పద్మ, నాయబ్‌రసూల్, శ్రీరాం శ్రీను, ఎస్.నాయబ్‌రసూల్, ఎంపీటీ నాయబ్, బాలిరెడ్డి, మద్దెల హరీష్, పలువురు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సంపూర్ణంగా సంక్షేమ పథకాలు...

సీఎస్ పురం (పామూరు): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంపూర్ణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరా, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య తెలిపారు. స్థానిక రెండో సచివాలయ పరిధిలో శుక్రవారం ఎంపీడీవో రామచంద్రరావు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రానికి మళ్లీ సీఎంగా జగనే కావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, యూత్ మండల అధ్యక్షుడు ఎం.అటేలయ్య, సింగిల్‌విండో చైర్మన్ పెరుగు సుబ్బరామయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, పాములపాటి నరసయ్య, డాక్టర్ షేక్ గౌస్, బొట్లా చిరంజీవి, బత్తుల మాల్యాద్రి, బత్తుల దేవరాజు, పీఎస్ రాం ప్రసాద్, వాణి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఏపీ అభివృద్ధికి సీఎం జగనే మార్గదర్శి...

పీసీ పల్లి: ఏపీ అభివృద్ధికి సీఎం జగనే మార్గదర్శి అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నేరేడుపల్లి సచివాలంలో సంక్షేమ పథకాల బోర్డును శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్యాల జపన్య, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శీలం సుదర్శన్, జయరాంరెడ్డి, మోహన్‌రెడ్డి, రవి, బాలనర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

జగన్ పాలన స్వర్ణయుగం...

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన స్వర్ణయుగమని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. మొగళ్లూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు సీఎం కావాలనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామన మహాలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో అమలు చేసిన పథకాల క్యాలండర్‌ను ఎంపీపీ రామన మహాలక్ష్మి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు స్వప్న, వైఎస్సార్ సీపీ మండల నాయకులు వై.నాగూర్‌యాదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, యెలికె నారాయణ, ఆవుల నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

హనుమంతునిపాడు: ప్రతి ఇంటా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండారెడ్డిపల్లి సచివాలయంలో సర్పంచ్ కలుకూరి దేవకరుణమ్మ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 33 సంక్షేమ పథకాలకు ఖర్చుచేసిన నిధులు, లబ్ధిదారుల సంఖ్యతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఓ కృష్ణారావు, వైస్ ఎంపీపీ దుగ్రపాటి శోభ, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, గృ హసారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, హనుమంతునిపాడు సర్పంచ్ కత్తి రాజారావు, ఉపసర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, కలుకూరి చిన్న, ఎస్.బోయేజు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



జరుగుమల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ సత్యన్నారాయణ

- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి అశోక్‌బాబు

టంగుటూరు: పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. టంగుటూరు–4వ సచివాలయంలో శుక్రువారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరికూటి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో పర్జలకు గత నాలుగున్నరేళ్లలో రూ.29 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే ఫ్లెక్సీ, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రత్నజ్యోతి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, సచివాలయ కన్వీనర్లు శిఖా దినకర్, కసుకుర్తి శ్రీనివాసరావు, దేవరపల్లి అమరావతి, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

జరుగుమల్లి: అభివృద్ధి, సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జరుగుమల్లి ఎంపీపీ బెల్లం నిర్మల పేర్కొన్నారు. మండల పరిధిలోని నందనవనం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నందనవనం సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను రూ.20.36 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జడా రిచర్ట్స్, నందనవనం సొసైటీ అధ్యక్షుడు కొమ్మాలపాటి మదన్‌మోహనరావు, సర్పంచి ఉప్పలపాటి సింధూజా, మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బత్తిన మనోహర్, పార్టీ నాయకుడు స్వర్ణ హరిబాబు, మండల ప్రత్యేక అధికారి పి.సుజయ్ కుమార్ పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: సింగరాయకొండ సచివాలయం –2 పరిధిలో ప్రజలకు రూ.21.62 కోట్ల లబ్ధి చేకూరినట్లు సర్పంచి తాటిపర్తి వనజ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, పామర్తి మాధవ రావు, షేక్ సలీం బాషా, ఎంపీడీఓ మజీవుల్లా, ఈఓఆర్డీ సుధాకర్, ఏపీఎం జయరాజ్, ఏపీఓ సుదాకర్, జాన్ కిషోర్, సవలం కోటేశ్వరరావు, షేక్ అబ్దుల్లా, షేక్ అల్లా ఉద్దీన్, చొప్పర కిషోర్ పాల్గొన్నారు. కొండపి మండల పరిధిలోని కట్టావారిపాలెం గ్రామ సచివాలయ పరిధిలో రూ.11.74 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎంపీడీఓ రమణమూర్తి తెలిపారు. సచివాలయ సెక్రటరీ అంకయ్య, వైస్ ఎంపీపీ కోటరాజు, వైఎస్సార్ సీపీ నాయకుడు బొక్కిసం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని ముప్పాళ్ల సచివాలయ సరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముప్పాళ్ల సచివాలయ పరిధిలో రూ.22.45 కోట్ల సంక్షేమం, అభివృద్ధి పనులు నిర్వహించినట్లు ప్రజాప్రతినిధులు వివరించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సర్పంచ్ కూనం సుబ్బమ్మ, పెరుగు కోటేశ్వరరావు, చేవూరి పద్మనాభరెడ్డి, కూనం బ్రహ్మారెడ్డి, గుండాల రామకోటిరెడ్డి, ఎంపీడీఓ కల్పన, ఈఓఆర్డీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మర్రిపూడి: మర్రిపూడి మండల పరిధిలోని గుండ్లసముద్రంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో రూ.37.67 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు నాయకులు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, ఎంపీడీఓ ఎం.సుదీప, మర్రిపూడి సొసైటీ అధ్యక్షుడు బీవీ బాస్కరరెడ్డి, ఈఓఆర్డీ సాంబశివరావు, ఏపీఎం టి.బాబూరావు, గుండ్ల సముద్రం, మర్రిపూడి సర్పంచులు గురజాల మరియబాబు, కె.భాస్కర్ పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

- సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేయాలి
- ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకోవాలి
- మండల సమావేశంలో ఎంపీపీ, జెడ్పీటీసీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశం, వేదికపై జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, సొసైటీ చైర్మన్

కనిగిరి రూరల్: ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. క్షేత్ర స్థాయిలో జరిగే ప్రతి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. శతబ్దాల కాలం నాటి కనిగిరి–టు కలగట్ల రోడ్డు నిర్మాణంకు రూ.11 కోట్లతో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ శంకుస్థాపన చేశారని తెలిపారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయాలన్నారు. ఏపీ శాఖల్లో కొత్త పథకాలు అమలు జరుగుతున్నాయి.. వాటి వలన రైతులకు జరిగే మేలు గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎంఈఓ డీవీ సుబ్బారావు మాట్లాడుతూ రూ.31 కోట్లతో నాడు–నేడు పథకం కింద పాఠశాలలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఏపీఎం జీవరత్నం మాట్లాడుతూ మహిళా అభివృద్ధి పథకాలు, ప్రభుత్వ రుణాల గురించి వివరించారు. ఉద్యానవన అధికారి ఎం.అంజిలి సబ్సిడీపై ప్రభుత్వం ఇస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు.

సమస్యలపై సభ్యుల ధ్వజం...

గురవాజీపేట క్లస్టర్ పరిధిలో కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో బినామీలు పనిచేస్తున్నారని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీటీసీ అట్లా రామచంద్రారెడ్డి మండల సమావేశంలో ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ భవనం ఉన్నా ప్రాథమిక పాఠశాలలో ఎందుకు అంగన్‌వాడీ కేంద్రాన్ని నడుపుతున్నారని అడిగారు. దీనివల్ల భవనం నిరుపయోగంగా మారుతోందన్నారు. బల్లిపల్లి ఎంపీయూపీ పాఠశాలలో అదనంగా కొత్త ఉపాధ్యాయుడిని నియమించాలని, చల్లగిరిగిల్ల పాఠశాలకు అదనపు తరగతి మంజూరు చేయించాలని ఎంపీపీ ప్రకాశం ఎంఈఓను ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీఓ జీవీబీ మల్లికార్జునరావు, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన ఆయిల్ ట్యాంకర్



తూర్పునాయుడుపాలెం వద్ద ప్రమాదంలో దెబ్బతిన్న కారు

టంగుటూరు: కారును ఆయిల్ ట్యాంకర్ ఢీకొనడంతో కారులో ఉన్న వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని తూర్పునాయుడుపాలెం సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. హైవే పెట్రోలింగ్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సింగరాయకొండ నుంచి తూర్పునాయుడుపాలెం గ్రామంలోకి వెళ్తున్న కారు సర్వీసు రోడ్డు లోకి మలుపు తిరుగుతుండగా ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న సింగరాయకొండ మండలం మూలగుంటపాడు వాసి శ్రీనివాసులకు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ప్రైవేటు వాహనంలో ఒంగోలులోని ఓ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై ఖాదర్‌బాషా పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్‌బీకేల ద్వారా పశువులకు వైద్యసేవలు



కోవిలంపాడు ఆర్బీకేకి ఫ్రిజ్ అందిస్తున్న ఎంపీపీ మూడమంచు

సీఎస్ పురం (పామూరు): రైతు భరోసా కేంద్రాల్లోని పశువైద్య సిబ్బంది ద్వారా పశువులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని కోవిలంపాడు రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ షేక్ ఖాదర్‌బీబుజ్జి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పశువైద్యం కోసం స్థానిక ఆర్బీకేకి మంజూరైన ఫ్రిజ్‌ను ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు ఆర్బీకే, పశువైద్య సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం పశువులకు సైతం సకాలంలో వైద్యం అందించేందుకు మొబైల్ వాహనాల ద్వారా వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. అదేవిధంగా పశువుల వ్యాక్సిన్లను నిల్వ చేసేందుకు ఫ్రిజ్‌లు కూడా ఆర్బీకేలకు ఇవ్వడం జరిగిందన్నారు. సిబ్బంది అందుబాటులో ఉండి పశుపోషకులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పెరుగు సుబ్బరామయ్య, వైఎస్సార్ సీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ బజాజ్‌బుజ్జి, డాక్టర్ గౌస్, పీఎస్ శ్రీధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌బీకే సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి



రైతులకు సబ్సిడీ విత్తనాలు అందజేస్తున్న అధికారులు, నాయకులు

పీసీ పల్లి: ఆర్‌బీకే సిబ్బంది రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఈవీ రమణ కోరారు. గురువారం స్థానిక ఆర్‌బీకేలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రమణ మాట్లాడుతూ ప్రతి ఆర్‌బీకే నుంచి ఈ పంట నమోదు పత్రాలు అందజేయాలన్నారు. ఈ పత్రాన్ని పంట వేసిన ప్రతి రైతు తీసుకోవాలన్నారు. రబీకి శనగ విత్తనాలు ప్రతి ఆర్‌బీకేలో అందుబాటులో ఉన్నాయని, రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు పొందవచ్చని చెప్పారు. 40 శాతం సబ్సిడీపై విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఏఓ జి.వెంకటస్వామి, ఎంఏబీ చైర్మన్ ఏరువ నరసింహం, రైతు నాయకులు బొర్రారెడ్డి, ఏఈఓ పుల్లయ్య, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ



కూచిపూడిలో శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

మర్రిపూడి: ప్రభుత్వం 40 శాతం రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీపీ వాకా వెంకటరెడ్డి తెలిపారు. మండలంలోని కూచిపూడి రైతు భరోసా కేంద్రంలో గురువారం ఎంపీపీ వెంకటరెడ్డి చేతులమీదుగా రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్ మాట్లాడుతూ.. మండలంలో 2,760 ఎకరాలల్లో శనగ పంట సాగు చేసేందుకు రైతులు ముందుగా విత్తనాల కోసం పర్మిట్లు రాయించుకున్నారన్నారు. వారికి 1100 క్వింటాళ్ల సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. వీఏఏలను సంప్రదించి విత్తనాలు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మర్రిపూడి సొసైటీ అధ్యక్షుడు బోగసముద్రం విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు బోద రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, సర్పంచ్ మాచేపల్లి కోటమ్మ హనుమంతరావు, కె.భాస్కర్, ఇనుకొల్లు మాదిరెడ్డి, కార్యదర్శి వి.గాయత్రి, సిద్దయ్య పాల్గొన్నారు.

అగ్ని అస్త్రంతో పురుగుల నియంత్రణ

టంగుటూరు: పంటలను ఆశించే పలు రకాల పురుగుల నియంత్రణకు అగ్ని అస్త్రం దివ్య ఔషధంగా ఉపయోగపడుతుందని ప్రకృతి వ్యవసాయాధికారి వెంకట్రావు, ఐసీఆర్పీ శృతి తెలిపారు. శుక్రవారం ఎం.నిడమానూరు గ్రామంలో రైతులకు అగ్ని అస్త్రం కషాయం తయారీ విధానం, వాటి ఉపయోగాలను రైతులకు వివరించారు. ఆకు ముడత, కాండం తొలిచే పురుగు, కాయ తొలిచే పురుగు, వేరు పురుగు నివారణకు అగ్ని అస్త్రం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గి, అధిక ఆదాయం పొందవచ్చని చెప్పారు. ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎల్–2 విజయలక్ష్మి, ఐసీఆర్పీలు మరియమ్మ, సుజాత, రైతులు పాల్గొన్నారు.



అగ్ని అస్త్రం కషాయం తయారీ గురించి రైతులకు వివరిస్తున్న శృతి